# దేవుడు, మానవ వేదన

ఫ్రాంక్ పాక్

బైబిలు దేవునియందలి విశ్వాసులుగా, మనకు అతి కష్టమైన సమస్య మానవ బాధను గ్రహించడం. అపరిమితంగా మంచితనముగల దేవుడు సర్వశక్తుడై ఉండినట్టు బైబిలు బయలుపరచిన దేవుడు – తను సృష్టించిన జీవులను శ్రమకు ఎలా గురి చేస్తున్నాడు? దేవుడు నిజంగా అక్కర కలిగియున్నాడు? ఎందుకు ఆయన యుద్ధ భీతిని అనుమతిస్తున్నాడు? నిష్కపటులు ఎందుకు అంతగా శ్రమపడాలి? అంతటి భీతినిగొల్పే వేదనను, వ్యాధిని ఎందుకు కలిగించాలి? వికలాంగులుగా గాని, మతిహీనులుగా గాని పిల్లలు ఎందుకు పుట్టాలి? ఇవి, యిలాటివి మరి అనేకమైనవి సంఘమునకు వెలుపటి వారివలన మాత్రమే కాదు, క్రైస్తవులైన వారిచేతనే అడుగబడుతున్నాయి. ఈ సమస్య ఎంతటి తీవ్ర రూపం దాల్చిందంటే మానవ శ్రమ అనే కఠినత్వం వల్ల కొందరి విశ్వాసం చెరిగిపోయింది. ఈ సమస్యకు మనం తగిన సమాధానాన్ని కనుగొనలేకపోగా, ఈ పఠనం యితరులయొక్క ఆరాటాన్ని కొంత మట్టుకు తగ్గించవచ్చు మరియు శ్రమను గాఢంగా అర్థం చేసుకోడానికి యిది సహాయపడవచ్చు.

శ్రమ అనేది కేవలం భౌతికమైన బాధ మాత్రమే అయ్యుండక, నిరాశలు, మానసిక కలవరాలు, ప్రియులను పోగొట్టుకొనడాలు, మానవ హృదయ వేదనలు కూడా అందులో చేర్చబడతాయ్. ఈ పోరాటాలు ఆకస్మికంగా నాశనం చేయవచ్చు, లేక మన ఆత్మలను అవి నెమ్మదిగా కబళించి వేయవచ్చు.

క్రైస్తవుడైనందుకు శ్రమయొక్క సమస్య పరిష్కరించడానికి సులభం కాదు, ఎక్కువ కష్టమౌతుంది. బాధను విపత్తును వివరించాలంటే దేవునియందు విశ్వసించనివానికి కష్టం కాదు. విశ్వానికి అర్థమే లేకపోయినట్టయితే, అది కేవలం మృతతుల్యమైన యంత్రమే అయినట్లయితే, మానవులపట్ల అది ఎలా అక్కర కలిగియుంటుంది? అలాంటి ప్రపంచం మనుష్యులు బాధపడుతున్నారా లేదా అనే "అక్కరను" కనుపరచదు, ఎందుకంటె వాటిని లక్ష్యపెట్టగల సామర్థ్యం అది కలిగియుండదు. అర్థంలేని లోకంలో, దుఃఖకరమైన సంఘటన ఎందుకు సంభవిస్తుందో కారణం వెదకనవసరం లేదు. వ్యక్తియైయున్న దేవునియందు నమ్మికయుంచుతున్నామనే వాస్తవం – విమోచించువాడు, తన్ను తాను యిచ్చుకునేవాడు, ప్రేమించువాడు, మరియు అనంతంగా నరునికొరకు "అక్కర" కలిగియున్నవాడు – మన సమస్య యొక్క తీవ్రతను ఎక్కువ చేస్తాడు. ఏదియేలాగున్నా, దేవునియొక్క ఉనికిని కాదనడంవల్ల నాస్తికుడు ప్రతి సమస్యను తప్పించుకొనలేడు. శ్రమ లేక లోకంలోని చెడుగుకు అతడు జవాబు చెప్పనవసరం లేకపోగా, స్వార్థ రాహిత్యము, మంచితనము, యితరులకొరకు జీవించి చనిపోయేవారియొక్క త్యాగాన్ని వివరించడంలో అతడు మరి ఎక్కువైన సమస్యను ఎదుర్కొంటాడు. ఏది సరియైనది?

అనే వారి దృఢమైన నమ్మకాల కొరకు చనిపోయే గొప్పవారిని గూర్చి అతడు ఎలా వివరించగలడు? అత్యుత్తమ కథా నాయకులని, మానవ జాతిలో మృదుల గుణాల చారిత్రక ఉదాహరణలు, మాదిరులుగా లోకం వారిని గౌరవిస్తుంది. మానవునిలో నోబుల్ మరియు హిరోయిక్ క్వాలిటీస్ కేవలం అణువుల ఆకస్మిక కలయిక ఫలితమే అయ్యుంటే, ఏ వివరణయు యివ్వ వీలుండదు, విశ్వానికి ఏ అర్థం ఉండదు కూడా. ఈ విధంగా లోకంలో అర్థం అనేదాన్ని గూర్చిన మానవ వివరణ అంతా కేవలం ప్రయోజన శూన్యమై ఉంటుంది. అవిశ్వాసి ఒక సమస్యను తప్పించుకుంటే, దానికంటె ఎక్కువ కఠినమైన సమస్యను అతడు ఎదుర్కొంటాడు!

## కొన్ని తప్పుడు "పరిష్కారాలు"

శ్రమ అనే సమస్యకు ప్రతిపాదింపబడిన కొన్ని తప్పుడు "పరిష్కారాలు" ఏవి?

**"శ్రమ ఒక భ్రమ"**

తత్వశాస్త్రంలో ఆబ్‌సల్యూట్ ఐడియలిస్ట్స్ చెప్పే పరిష్కారం మేరీ బేకర్ ఎడ్డీ[1] చే ప్రచారం చేయబడింది – శ్రమ అంతా భ్రమ అని. ఈ ఆలోచన ప్రకారం, శ్రమ, బాధ అనేవి వక్రంగా మన మనస్సులో ఉన్న భావనా ఫలితాలే అని, మనస్సుకు వెలుపట అవి ఉండవని భావం. కీడు యొక్క అనుభవమంతా (సబ్జెక్టివ్) వాస్తవాంశమే అయితే, అబ్‌జర్‌వర్ యొక్క మనస్సులోనే అది నిలిచియుంటుంది కాని, (ఆబ్జెక్టివ్ రియాలిటీలో) అవాస్తవంలో భాగమై ఉండదు. ఈ విధంగా తప్పుడు ఆలోచనలు మరియు బాధ ఒకటిగానే తలంచబడుతాయి. బాధను గూర్చిన తప్పు ఆలోచన ఒక వ్యక్తిలో ఎంత త్వరగా దిద్దబడుతుందో, ఆ బాధకూడా అంత త్వరగా మాయమై పోతుంది.

లోకంలోని ప్రతి విషాద గాథ కేవలం ఊహాజనికమేననడం హాస్యాస్పదం. అది అలాగే అయ్యున్నట్టయితే, నిరంతరం పెద్ద కష్టాలను ఊహించుకునే మనస్సే ఎప్పుడూ కలవరపెడుతూ ఉంటుంది. ఏ విషాదమూ లేనట్టయితే మనస్సు కీడునెందుకు శంకిస్తుంది? కను చూపును ఆకస్మిక సంభవంలో పోగొట్టుకున్నవానికి, "నీ గుడ్డితనం నిజం కాదు; అది నీ మనస్సులో ఉంది" అని చెప్పడం హాస్యాస్పదం. బిడ్డను పోగొట్టుకున్న తల్లిదండ్రులకు, "నీ బిడ్డ పోయాడని మీరు కేవలం ఊహిస్తున్నారు. మీ వేదన కేవలం భ్రమయే; మీ బిడ్డ చావలేదు" అని అనడం అంతకంటే మరీ ఘోరం.

మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నుదురును ముండ్లు గుచ్చుకొనడం, మేకులు ఆయన శరీరాన్ని చీల్చడం ఎంత నిజమో, బైబిలును నమ్మేవానికి శ్రమ అనేది అంత నిజం. ప్రభువైన యేసు సిలువపై బాధననుభవించి చనిపోయాడని శిష్యులు మోసగించ బడినట్టు మనం చెప్పవచ్చును, సువార్త అనేది (అసత్యమైన) దుష్టమైన భ్రమలకు ప్రతిఫలముగా వచ్చిందని, బాధను గూర్చి తప్పుడు భావాలను యిది అందిస్తుంది. రెండును ఒకే భావంలోని భాగాలైయున్నాయి.

**"దేవుడు పరిమితుడు"**

దేవుడు పరిమితుడనే భావనలో తీవ్రమైన సమస్య అనే తలంపులకు వివరణ నివ్వడానికి ఒక ప్రతిపాదన లేచింది. దేవుడు పరిమితుడు అనే కల్పన. తీవ్రమైన సమస్యకు వివరణ నిచ్చే మరొక ప్రతిపాదనను కలుగజేస్తుంది. దేవుడు ధర్మానికి ఉదాత్తమైన బంధువైనా సరే, దానిని జరిపించడంలో అతడు పరిపూర్ణుడు కాలేదు. అతడు ఈ విశ్వంలోని దుష్ట శక్తుల నెదిరించే పోరాటంలో వాటిచేత పరిమితుడవుతున్నాడు. ఈ ఊహను కలిగినవారు ఇది సృష్టికర్త అసమర్ధతేనని సృష్టింపబడిన జీవుని తప్పు కాదంటారు. వారు చెప్తున్న తత్వం దేవుని అనంత చిత్తం అతడు సృజించని ఆటంకాల నెదుర్కొంటుందని అంటుంది. దుష్టత్వాన్ని ఎదిరించడంలో దేవుడు ఏమి చేయగలడో అది చేస్తున్నాడు, లోకాన్ని సాధ్యమైనంత మంచిగ చేస్తున్నాడు గాని, ఆయన పరిమితుడని వారు మనలను నమ్మమంటారు. లోక సంబంధమైన పోరాటాల్లో వచ్చే ఫలితాలు సందేహంగా ఉంటాయి, దేవునికి మన సహాయం అవసరమని వారు తలంచుతారు. వారి ఆలోచనలో, ఈ పోరాటమందు దేవుని పక్షంగా పోరాడే ప్రతి వ్యక్తి ఆయన బలానికి చేర్చబడుతూ ఉంటాడని, మంచికి విజయం లభించేలా తమ వంతును సమర్పిస్తారు.

లోకంలోని దుష్టత్వపు ఉనికికి ఈ భావన సరియైనది కాదని మనం సత్వరంగా చూడగలం, అయితే దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చుకొనడానికి చాలినవాడు కాదు ఎందుకంటె బాహ్యపు శక్తులు ఆయనను వ్యతిరేకిస్తున్నాయనే మాటల్లో అది వివరించడానికి ప్రయత్నిస్తుంది. బోస్టన్ యూనివర్సిటీవాడైన ఇ. ఎస్. బ్రైట్‌మన్ నాయకత్వంలో నవ తాత్వికులు దానికి కట్టుబడియుండగా, సమస్యకు పరిష్కారంగా అది అంగీకారం ఎక్కువగా పొందలేదు. దేవుడు పరిమితుడనే భావన బైబిలు బోధకు వ్యతిరేకంగా నిలుస్తుంది – దేవుడు సర్వశక్తుడని, లోకంలో తన ఉద్దేశాలను నెరవేర్చుకొనడానికి సంపూర్ణంగా సమర్ధుడని, "దేవునికి సమస్తము సాధ్యమని" బైబిలు బోధిస్తుంది (మత్తయి 19:26బి).

**"శ్రమ అంతా పాప ఫలితం"**

మానవ శ్రమ అనే సమస్యకు మూడవ తప్పుడు "పరిష్కారం," ఒకని సొంత పాపమును బట్టియే శ్రమ కలుగుతుందనే ఉద్దేశం. ఇందులో ఉన్న ఒక బలమైన సూత్రం ఏమంటే – పాపం శ్రమను తెస్తుందనేదే. నేటి ప్రపంచంలోని ఎక్కువ వేదనకు – స్వార్థపరులైన మనుష్యుల దుష్టత్వము వారి తెలివి తక్కువ తనంతో తరములలో వారి ఉద్దేశాలు నెరవేర్చుకొనడం హేతువైయుంది. మనం తప్పు చేసినదానికి బాధ అనుభవించి నప్పుడు, మనం ఎందుకు శ్రమపడుతున్నామో గ్రహించుకొనడం ఎక్కువ కష్టం కాదు. ఏదియెలాగున్నా, ఈ ఐడియా సమస్తాన్ని వివరించలేదు. నిర్దోషులు అనుభవించే శ్రమను యిది వివరించలేదు. శ్రమ అంతా పాప ఫలితం అనేది సత్యం కాదు, తన శీలంలోనో, లేక తన జీవితంలోనో జరిగిన గొప్ప తప్పుకు శిక్షగా మానవ బాధలుగా తలంచకూడదు.

తన బాధలకు దాగియున్న ఏదో దుష్టత్వము కారణమైయున్నట్టు నింద మోపిన యోబుయొక్క స్నేహితులు తప్పు చేశారు. అతడు బూడిదెలో కూర్చుండడం, అతని

శరీరం రోగంచేత దుర్వాసన కొట్టుతూ గొప్ప వేదనలో ఉండడం, అతని భార్య అతనికి వ్యతిరేకంగా తిరగడం, అతని కుటుంబం చనిపోవడం, అతని ఆస్తి అంతరించడం వారు చూచారు. తన యింటిమీదికి విపత్తు తటాలున వచ్చింది. "యోబూ, నీవు తప్పక ఏదో గొప్ప పాపం చేసియుంటావు, లేకుంటే నీవు యింతగా శ్రమ అనుభవించవు" అని అతని స్నేహితులు అన్నారు. "మారుమనస్సు పొంది, నీ పాపాన్ని ఒప్పుకో, ఒకవేళ దేవుడు తిరిగి తన ముఖాన్ని నీవైపుకు తిప్పుకుంటాడేమో" అనేది అతని స్నేహితుల వాదన. అలాటి మోపబడే నిందలకు యోబు గ్రంథంలో యోబు ఆక్షేపణ తెలియజేశాడు, తన నీతిని డిఫెండ్ చేసికొన్నాడు, తన శ్రమకు తప్పుడు ఆలోచనలను అంగీకరించడానికి అతడు నిరాకరించాడు. అలాటి పోరాటంలో తన సమస్యకు లోతైన జ్ఞానాన్ని కనుగొన్నాడు.

కొందరి రక్తాన్ని పిలాతు తన బలులతో కలిపినవారిని గూర్చి మాట్లాడుతూ, ఆ దేశంలో ఉన్న యితరులకంటె అలా చంపబడినవారు ఎక్కువ పాపులు కారని క్రొత్త నిబంధనలో ప్రభువైన యేసు తెలిపారు:

> ఈ గలిలయులు అట్టి హింసలు పొందినందున వారు గలిలయులందరికంటె పాపులని మీరు తలంచుచున్నారా? కాదని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు. మరియు సిలోయములోని గోపురము పడి చచ్చిన ఆ పదునెనిమిదిమంది, యెరూషలేములో కాపురమున్న వారందరికంటె అపరాధులని తలంచుచున్నారా? కాదని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశింతురు (లూకా 13:2–5).

బాధననుభవించేవారు తమ దుష్టత్వంవలననే బాధననుభవిస్తారనే ఉద్దేశాన్ని అంతకుమించి తేటపరచబడని భాషలో మన ప్రభువు నిరాకరించాడు.

మరో సందర్భంలో, పుట్టు గ్రుడ్డివానిని ఎదుర్కొని, శిష్యులు ప్రభువును యిలా ప్రశ్నించారు, "బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా? అని ఆయనను అడుగగా, యేసు – వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు గాని, దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను" (యోహాను 9:2, 3). అతడు గుడ్డివాడై పుట్టడానికి అతని తల్లిదండ్రుల పాపంగాని, అతని పాపంగాని కారణాన్ని వివరించలేదు. "ఆయన పాపమేమియు చేయలేదు" (1 పేతురు 2:22) అని లేఖనాలు స్పష్టంగా బోధిస్తుండగా, ఒకని పాపమునకు శిక్షగా శ్రమ వస్తుందనే సిద్ధాంతాన్ని నిరాకరించడానికి ప్రభువైన యేసు యొక్క శ్రమయే సరిపోతుంది. ఏదియేలాగున్నా, అనీతిమంతులకొరకు నీతిమంతుడు – శ్రమ అనుభవించింది – మనలను విమోచించడానికే. పాపము శ్రమను తెచ్చేది వాస్తవమైన, ప్రతి శ్రమయొక్క రూపాన్ని అది వివరించ లేదు సరిగదా, శ్రమకు యిచ్చే ఆలాటి వివరణను బైబిలు అంగీకరించదు. క్రైస్తవులకు ఈ విషయం తేలిపోయి ఉండాలి.

ఇప్పుడు మనం కొన్ని తప్పుడు "పరిష్కారాలను" గుర్తించాం, మానవ శ్రమ అనే సమస్యకు సంపూర్ణమైన పరిష్కారాన్ని ఎవడూ చెప్ప వీలుపడదని మనం గుర్తించాలి.

ఈ ప్రశ్నకు సంబంధించిన అనేక విషయాలు మన గ్రహింపు శక్తిని దాటిపోతాయి. ఒక పాఠంలో ఈ చర్చనీయాంశాన్ని పూర్తి చేయలేం. మనం సహించే శ్రమకు యితరుల జీవితాల్లో మనం చూచే దాని విషయంలో యిక్కడ సూచింపబడిన కొన్ని ఆలోచనలు మనకు కొంత జ్ఞానోదయం కలిగించవచ్చు.

శ్రమ విశ్వాసాన్ని సమన్వయం (రాజీ) చేయడానికి ప్రయాస పడేవారు సమస్యను ఇలా చెప్పారు: "దేవుడు ఉత్తముడైతే, మనుష్యులు సంతోషంగా ఉండాలని ఆయన కోరతాడు; మరియు ఆయన సర్వశక్తుడైయుంటే, తాను కోరుకున్న దానిని అమలు చేయగలడు. ఆయన జీవులు అసంతోషంగా ఉన్నందున, దేవునికి శక్తియో, ఆయన మంచితనమో లేక రెండును లేక పోవచ్చు."

## దేవుని సర్వశక్తి మరియు మంచితనం

దేవుని సర్వశక్తి యొక్క భావమును గూర్చిన క్రొత్త అంచనా మరియు మానవులపట్ల ఆయనకున్న గొప్ప ప్రేమ మన మనస్సులో పొంచియున్న కొన్ని అపార్థాలను తొలగించవచ్చు. "దేవునికి సమస్తమును సాధ్యమని" బైబిలు చెప్పిన దానికి భావమేమి (మత్తయి 19:26)? ఆయన ఊడదీయలేని ముడిని దేవుడు వేయగలడని దీని భావమా? దేవుడు గుండ్రంగా ఉండే చతురస్రాన్ని చేయగలడనా దాని భావం? ఆలాటి ప్రశ్నలు అడగడంలో, మనుష్యులు మాటలతో ఆటలాడుకొంటున్నారు. ఈలాటి విధానంలో మనం మాటలను కూర్చగలమనడంలో అవి ఏవైనా చెప్పుతున్నాయని అర్థం కాదు. పరస్పరం ప్రత్యేకమైన రెండు కార్యాలు చేయబడవు, లేక దేవునియొక్క లోకం న్యాయ రహితమై ఉంటుంది. దేవునియొక్క సర్వశక్తి అంటే ఎవడో ఊహించిన ఒక బుద్ధిహీనమైన పనిని దేవుడు చేస్తాడని అర్థం కాదు. దానికి బదులు, అది ఆయన తక్కిన సహజ గుణాల సంబంధంలో ఆలోచన చేయాలి; వాటితో పరిపూర్ణమైన ఏకీభావంతో ఉండాలి. ఆయన చిత్తానికిని, స్వభావానికిని అనుకూలమైన ప్రతిదీ జరిగించడానికి ఆయన సర్వశక్తి సంపన్నుడు. ఆయన దేవుడైయున్నందున, దేవుడు కొన్ని కార్యాలు చేయలేడని బైబిల్ చెప్పుతోంది. దేవుడు అబద్ధమాడనేరడు (హెబ్రీ. 6:18). ఆయన కీడు విషయమై శోధింపబడడు: ఆయన ఎవనిని శోధించడు (యాకోబు 1:13), మరియు ఆయన దుష్టత్వాన్ని యిష్టంగా చూడలేడు (హబక్కూకు 1:13). ఈలాటి కార్యాలను చేసిన పక్షంలో దేవుడు తన సొంత స్వభావాన్ని పోగొట్టుకొనువాడైయుంటాడు.

సర్వశక్తిగల దేవుడు తనకు నచ్చినదాన్ని కోరుకోగలవానిగా చేసి, తన జీవితంలో నిర్ణయాలు తీసికోగల నరుని సృజించాడు. మానవ స్వేచ్ఛాచిత్తాన్ని ఉపయోగించు కొనడంలో, దేవుడు ప్రసాదించిన స్వాతంత్ర్యానికి ఆయన తన సొంత యిష్ట ప్రకారమే కొన్ని హద్దులు నియమించాడు. ఈ లోకమందు స్వేచ్ఛాచిత్తంగల నరులను సృజించడంలో దేవుడు తన్ను తాను యిష్ట పూర్వకంగా పరిమితి చేసికొన్నందున ఆయన సర్వశక్తికి వాటిల్లే అపాయమేమీ ఉండదు. దేవుడు తనమీద తాను విధించుకొన్న పరిమితులకు వెలుపటి శక్తి ఏదీలేదు, అది తన సొంత స్వభావంనుండే తేబడింది.

మనుష్యులు తప్పు కోర్కెలు కోరుకొని తత్ఫలితంగా శ్రమ అనుభవించే అవకాశ ముందని ఎరిగియు స్వేచ్ఛాచిత్తంగల నరుని దేవుడు ఎందుకు చేశాడని ఎవడైనా అడిగితే, దానికి ఒకే ఒక జవాబు ఉండగలదు: తన అనంత జ్ఞానం మరియు ప్రేమలో మనలను వ్యక్తులుగా ట్రీట్‌చేసి, తన్ను యిష్టపూర్వకంగా సేవించడానికి గాని నిరాకరించడానికి గాని స్వాతంత్ర్యాన్ని ప్రసాదించడంలో ఉన్న రిస్కును తన అనంత జ్ఞానంలో తీసికొనడానికి దేవుడు యిష్టపడ్డాడు. సన్మార్గ సంబంధంగాను, ఆత్మ సంబంధంగాను తనవలె మనలను చేసికొనడానికి ఆయన ఈ రిస్క్ తీసికొన్నాడు. మానవ మనస్సులకు, యిష్టాలకు విన్నవించు కొనడం ద్వారా దేవుడు బలవంతంతో గాక, సమ్మతింపజేసికొనడం ద్వారా నరులతో పని చేయ నిష్టపడ్డాడు. అందువలన, లోకంలో ఉన్న అనేకమైన కీడులు దేవుని మార్గాన్ని నిరాకరించిన మొండితనపు యిష్టాల ద్వారా వచ్చాయి. స్వేచ్ఛా చిత్తానికి ఏదైనా అర్థముందంటే, తన్ను అనుసరించాలని ఆయన కోరుకున్నంత మాత్రాన మానవ జీవితంలోనికి దేవుడు సహితం ప్రవేశించి, వాని సొంత యిష్టానికి వ్యతిరేకంగా దేవుడు వానిని బలవంతం చేయడు. నిర్ణయం అనేది కేవలం వ్యక్తికే వదలివేయబడింది. మానవ స్వేచ్ఛా చిత్తం తన కార్యాలకు నిర్ణయాలకు వాని నైతిక బాధ్యత దేవుని వాక్య ఉపదేశానికి అనుకూలంగా ఉండాలి, దేవునియొక్క సర్వశక్తి మానవ స్వేచ్ఛా చిత్తాన్ని లయపరచదు.

దేవుని ప్రేమను గూర్చి మనం మాట్లాడతాం గనుక, దేవుడంటే ఒక విధమైన లోకపు శాంతాక్లాజ్ లేక తాతాయని జనులు ఆయనను నేడు చిత్రిస్తున్నారు. ఆయనచే సృజింపబడినవారికి ఏమి కావాలో వాటన్నిటిని దయచేసి భూమిమీద వారు వాటిని అనుభవించేలా చేయడమే ఆయన ప్రధానమైన అక్కరయైయున్నట్టు వారు నమ్ముతారు. ప్రేమకు ఎంత వక్రంగా త్రిప్పబడిన భావమది! జీవితపు అనుభవంలో ఈ కల భంగం చేయబడినప్పుడు, "నేను అడిగిన దానిని (లేక నాకు ఏది అతి శ్రేష్ఠమయ్యిందని నేను తలంచానో) ప్రసాదించని దేవుని నేను నమ్మలేను" అని అనేకులు అంటారు. జాగ్రత్తగా పరిశీలన జరిగించిన తరువాత, ఇతరుల కోర్కెలను తీర్చే తాతలాటి వ్యక్తి బైబిలు చిత్రించిన దేవుడు కాదని, క్రైస్తవుడు ఎరుగును.

మట్టి పాత్రను రూపించడంలో జాగ్రత్తగాను, శ్రమ తీసికొంటున్న కుండలు చేయువానిగా దేవుడు చిత్రింపబడ్డాడు. అది ఆయన నైపుణ్యాన్ని చాటే అందమైన దేవలయాన్ని రూపు దిద్దుతూ రాళ్లను అమర్చుతున్న నేర్పరియైన భవన నిర్మాతవలె ఆయన ఉన్నాడు. అపాయంనుండి కాపాడుతూ తన మందను కాయుటలో శ్రద్ధగల కాపరిగా ఆయన ఉన్నాడు, ఎవరియందు తానానందిస్తున్నాడో ఆ పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతూ దిద్దుతూ ఉన్న తండ్రిగా ఆయన ఉన్నాడు. ప్రేమతో కూడిన శ్రద్ధను ప్రసాదించువాడైనట్టు లేఖనాల్లో దేవుడు చిత్రింపబడ్డాడు. ఆ ప్రేమ బాధను కలిగిస్తుంది. ఎందుకంటే, పరిశుద్ధమైన ఆయన కన్ను ఆయన పవిత్రతను బాధించి తరిమివేసేదిగా నున్న ఎంతో దుష్టత్వము మన జీవితాలలో చూస్తుంది. ఎక్కువగా ప్రేమింపదగిన వ్యక్తులుగా, తన పవిత్రమైన పరిశుద్ధమైన స్వభావము వంటిగా చేసికొనడానికి దేవుడు మనతో పని చేయవలసియుంటుంది. బలహీనతలపై విజయం సాధించడంలో ఆయన మనయందు ఆనందించినా, మనలో ఎంత మంచితనం ఉండాలో అంత మనలో

లేనంతవరకు ఆయన మనలను వదలడు ఆయన శిక్షిస్తాడు, తర్ఫీదునిస్తాడు, నిత్యత్వం ఆయనతో గడపడానికి ఆయన మనలను సిద్ధపరచుతాడు. ఆయన క్రమశిక్షణకు తావులేని దేవుని ప్రేమ అనే భావన సరిపోయేది కాదు. మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని పోలి మనం ఉండేలా ఆయన మనపై నిలిపే శ్రద్ధ ఆయన మనలను ఎంతగా ప్రేమిస్తున్నాడో ఆయన మనయందు ఎంత అక్కర కలిగియున్నాడో నొక్కి పలుకుతోంది.

## విశ్వంయొక్క స్వభావం

దేవుని సంకల్పంలో శ్రమ యొక్క స్థానాన్ని గ్రహించడానికి సహాయపడే మరొక సత్యం విశ్వం యొక్క స్వభావంలోనే దాగియుంది. సహజమైన ప్రపంచ గుణాలలో సమానత్వం ఒక ప్రధాన లక్షణం. ప్రపంచ ప్రకృతి యొక్క క్రమ బద్ధతమీద విజ్ఞాన శాస్త్రం యొక్క ఆయా రూపాలు నిర్మింపబడ్డాయి. పదార్థం ఒకే విధంగా ప్రవర్తించే స్వభావం లేక తీరు ప్రకృతి "చట్టాల" రూపంగా చెప్పవచ్చు. ఈ "చట్టాలు" (లేక ఒకే విధంగా పని చేసే సూత్రాలు) ప్రకృతిలో పని చేసే తీరు జీవించడానికిని, భూమిని లోబరచు కొనడానికి, దాని శక్తులను తమ స్వప్రయోజనం కొరకు ఉపయోగించుకొనడాన్ని కలిగిస్తాయి. ఒకే విధంగా పని చేసే పదార్థం మంచి మనుష్యులు సదుద్దేశం కొరకును, చెడ్డవారు దురుద్దేశం కొరకును ఉపయోగించుకొనడానికి అవకాశం కల్పిస్తుంది. ఉక్కును విద్యా, నాగరికత, ఆరాధన స్థలాలను నిర్మించుకొనడంలో ఉపయోగించుకొనవచ్చు, యుద్ధం చేసే మారణాయుధాలలో ఉపయోగించుకోవచ్చు, వారు ముందుకు సాగించే (కాజ్) కారణం అన్యాయమైనదైనా అది ఉపయోగపడుతుంది.

ఉదాహరణకు, అగ్ని సరిగా ఉపయోగించుకున్నప్పుడు, అది అద్భుతమైన సాధనమే. నివాస స్థలాలను వేడిగా ఉంచుతుంది, ఆహారాన్ని వండుతుంది, యంత్రాలు నడిపే శక్తిని పుట్టిస్తుంది మరియు యంత్రాగారాలను నడిపిస్తుంది. ఏదియేలాగున్నా, కొంత దూరంలో మానవ దేహాన్ని హాయిగా ఉంచగలిగే అగ్ని దేహాన్ని తాకితే ఘోరమైన ఆపదను తెస్తుంది. కట్టెలను మండించి భోజనం సిద్ధపరచుకొనడానికి ఉపయోగింపబడే అగ్ని, తాను నివసించే గ్రామాన్ని కూడా తగులబెట్టవచ్చు, ప్రకృతియొక్క యితర శక్తులను వినియోగించి ఆ మంటలను అదుపు చేయనట్టయితే.

ఏ సమయంలోనైనా, ఒక వ్యక్తిని లేక అతని ఆస్తిని అగ్ని అపాయంలోనికి దించిందంటే, ఏమి జరుగుతుంది, అగ్ని యొక్క ప్రవర్తనను నడిపించే ప్రకృతియొక్క చట్టాలను దేవుడు ఆపివేయాలా? అగ్నియొక్క గుణాలు అతని ఉద్దేశాలకు అనుకూలం కాని ప్రతి సమయంలో దేవుడు జోక్యం పుచ్చుకొంటే ఏమౌతుంది? నిరంతరమైన జోక్యంతో, ఒక ప్రత్యేకమైన సందర్భంలో ప్రకృతి సంబంధమైన లోకం సాధారణంగా ప్రవర్తిస్తుందో లేదో ఎవడు తెలిసికోలేడు. ఎంత అవ్యక్త స్థితి సృష్టింపబడుతుందో! ఈ అవ్యక్తమైన స్థితి విశ్వంలో ఉన్న ప్రకృతి శక్తులన్నిటికి విస్తరింపజేయి, ప్రకృతి సూత్రాలు లేక చట్టాలు లేకుంటే, స్వేచ్ఛా చిత్తము, నైతిక బాధ్యతలు ఎత్తివేయబడతాయి; తప్పుడు కార్యాలు అసాధ్యమౌతాయ్. లోకంయొక్క సహజమైన పనిలో దేవుడు జోక్యం

పుచ్చుకొనకపోవడం మానవుని ప్రతి భ్రమను తీర్చడానికి గొప్ప దీవెనయైయుంటుంది.

ఇదే విధంగా, తన ప్రజలకు శ్రమనుండి భద్రతను వారి విశ్వాస్యతకు బహుమానంగా దేవుడు వాగ్దానం చేయలేదు. "దుష్టులు ఎందుకు వర్ధిల్లుతున్నారు, నీతిమంతులు బహు తరచుగా కష్టాలనెదుర్కొంటున్నారు?" అనే ప్రశ్న తరచుగా అడుగబడుతుంది. ఈ సమస్యతో 73వ కీర్తన యొక్క లేఖకుడు ఎప్పుడో సతమతమయ్యాడు. మానవునికి వచ్చే సహజమైన కీడులనుండి "దైవికమైన కంచె"ను దేవుడు క్రొత్త నిబంధనలో తన ప్రజలైన వారికి వాగ్దానం చేయలేదు. కేన్సర్‌నుండి గాని యింకా పాడుచేసే రోగాలు రాకుండ కాపాడతానని దేవుడు క్రైస్తవులకు వాగ్దానం చేయలేదు. నేను క్రైస్తవుడనైనంత మాత్రాన నా ప్రియులను మరణంనుండి కాపాడతాననే ప్రసక్తిలేదు. క్రైస్తవులైనంత మాత్రాన రహదారిలో ఆకస్మిక సంభవాలు జరుగవనే ఏ గ్యారంటీలేదు. దేవుడు అలాటి ప్రత్యేకమైన ఆధిక్యతలు తన పిల్లలైనవారికి వాగ్దానం చేసియున్నట్టయితే, దేవుని బిడ్డ అపాయాన్ని ఎదుర్కొన్న ప్రతిసారి ప్రకృతి చట్టాలు పని చేయకుండ ఆటంకపరచబడేవే. ఆలాటి పరిస్థితిలో, దేవుని ప్రేమతోను యిష్టపూర్వకమైన సేవ సమర్పించడానికి బదులు, విపత్తు, శ్రమ మరియు మరణం అనేదానికి విరోధంగా కాస్మిక్ ఇన్‌సూరెన్స్ పాలసీకొరకు జనులు ఆయనను సేవిస్తారు. మతమనేది స్వార్థపరమైన వ్యాపారమౌతుంది; దేవుని పవిత్రమైన హృదయంతోను స్వార్థరహితమైన ఉద్దేశాలు పోయాయ్.

## జీవితం యితరులతో

"మనలో ఎవడును తనకోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు" (రోమా 14:7). ఈ ప్రతిపాదనలో శ్రమ అనే సమస్య మరొక అంతర్‌దృష్టి కన్పిస్తుంది. ఎక్కువ నిష్కపటమైన శ్రమ కలుగుతుంది. ఎందుకంటె జనులు గుంపులుగా జీవిస్తారు; ఈ విధంగా ఒకడు ఏమి చేస్తాడో అది యితరులను బాధిస్తుంది.

త్రాగుబోతు డ్రైవర్ ఎక్కువ వేగంతో తన మార్గాన్ని అల్లుకొంటూ పోతుంటే, అతని ఇంద్రియాలు సారాయిచేత మొద్దుబారిపోయాయ్. రోడ్డుమీద అనేకులు ప్రయాణం చేస్తున్నారు – చట్టాన్ని అనుసరించే పౌరులు వారి యింద్రియాలను స్వస్థబుద్ధితో సంపూర్ణంగా ఉపయోగించుకోగలుగుతున్నారు. వారు తమ ప్రక్కన రహదారియొక్క చట్టాలననుసరించి వారు పోతున్నారు. ఏదియెలాగున్నా, త్రాగిన డ్రైవర్ మాత్రం, రోడ్డుయొక్క తప్పు దారికి నేరుగా వచ్చాడు. త్రాగుబోతు యొక్క అలక్ష్యపు నేరానికి, ఒక కుటుంబంలోని నిష్కపటులు చనిపోయారు లేక గాయపడ్డారు.

ఎక్కువమంది సన్నిహితంగా జీవించడం అనే వాస్తవం ఒక వ్యక్తి చేసిన తప్పు శ్రమను అధికంగా కలిగిస్తుంది. "ఇతరుల పొరపాట్లు తప్పు కార్యాల యొక్క పర్యవసానాలలో నేనెందుకు చేర్చబడాలి? వారి తప్పులకు నేనెందుకు బాధననుభవించాలి?" అని నీవు అడుగవచ్చు. లోకంయొక్క ఏ కీడువలన బాధింపబడనంతగా నీవు ఒంటరివాడ వయ్యావనుకో. నీవు ఆలాగుననే యితరుల కాంట్రిబ్యూట్ చేసే దీవెనలను ఆధిక్యతలను నీవు పోగొట్టుకుంటావ్. ఇతరులతో మనం కలిసియున్న దానిలోనుండి మన గొప్ప అనుభవాలు కొన్ని వస్తాయి.

జీవిత నిత్యావసరాలకు సహితం మనం యితరులమీద ఆధారపడియుంటాం. ఇతరులతో వ్యక్తిగతమైన ఈ బాంధవ్యాలు లేకుండ మన జీవితాలు ఎంత దైన్యంగా ఉంటాయో! కలిసి జీవించడంలో ఉండే రిస్కులను నిరాకరించుతూ ఉండగా సహకార జీవితం యొక్క ఆధిక్యతలను, దీవెనలను మనం అంగీకరించలేం.

## శ్రమ శీలముపై కనుపరచే ప్రభావం

శ్రమయొక్క అర్థంలోనికి మరొక లోపలి చూపు – బాధ బాగు చేసే స్వభావంగలది అనే వాస్తవంలో ఉంది – అంటే, శ్రమ పొందేవానిని అది శ్రేష్ఠమైన వ్యక్తినిగా చేయగలదు. పాపము శ్రమ అంతటిని వివరించలేకపోగా, దుష్టత్వంవలననే దానిలో ఎక్కువ భాగం కలుగుతుంది.

తాను మంచివాడని, తనకు యింకా ఏమియు కొదువలేదు అని ఆలోచించడంలో నరుడు తన్ను తాను మోసం చేసికొంటాడు; తాను దరిద్రుడు, దిక్కు మాలినవాడు, దిగంబరి, ఆత్మసంబంధమైన గ్రుడ్డివాడు అనే సంగతిని గ్రహించలేడు. (దుష్టత్వాన్ని) అక్రమాన్ని సహించలేని పరిశుద్ధ దేవుని యెదుట, నరుడు దుష్టుడు మరియు స్వయిష్టపూరితుడు, గర్వముతో బలిసినవాడు. తిరుగుబాటు చేసే బిడ్డవలె, పాపి దేవుని ఉద్దేశాలకు సరిపోయేలా ఆత్మయందు “విరిగి నలిగినవాడై” దేవుని చిత్తానికి తన్ను తాను అప్పగించుకోవాలి. ఒక వ్యక్తియొక్క జీవితం సాఫీగా జరిగిపోతున్నంతకాలం, తన దోషాన్ని, పాపాన్ని మానుకొనే ఏ కారణాన్ని అతడు కానడు; ఇది పాపమువలన కలిగే భ్రమలోని భాగం. తరచుగా, ఒకడు గాయపరచబడి బాధింపబడేవరకు తన చాలనితనాన్ని అతడు గుర్తెరగలేడు. అప్పుడు మాత్రమే అతడు తన ఆత్మ సంతృప్తిలోనుండి కదిలింపబడి బయటపడగలడు. ఈ భావంలో, కష్టకాలము లేక దుర్దశ అనాలోచనగా జీవించిన పాపంలోనుండి మేల్కొలిపి, తన నశించిన స్థితిని దేవునియొక్క అవసరతను చూచేలా సహాయం చేస్తుంది.

కష్ట కాలాన్ని ఎదుర్కొనే సమయం వచ్చేవరకు దేవునివైపు తిరగడానికి నిరాకరించిన వ్యక్తిని నీవు ఎరిగియుండవచ్చు. సువార్తపై అతడు స్పదించక ముందు మానసికంగా, దేవునివైపుకు తిరగాలని అతనికి తెలుసు. శ్రమ దానంతట అదే మంచిదని ఎవడు చెప్పనేరడు, కాని శ్రమననుభవించే ఏ కాలంలోనైనా మంచిది దేవుని చిత్తానికి లోబడడమే. తన మార్గాలు ఎంత తప్పుగా ఉన్నాయ్, విమోచించు దేవుని కృప ఎంత అవసరమైయుంది అనేది యిష్టపూర్వకంగా గుర్తించేలా శ్రమ ఒక వ్యక్తిని చేయగలదు.

శ్రమపడేవాని ఆత్మను, శీలాన్ని రమ్యంగాను, గంభీరంగాను తీర్చిదిద్దగల శక్తి శ్రమలో ఉంది. “మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును” (హెబ్రీ. 12:11; RSV). మన శ్రమలద్వారా దేవునియందు నూతనమైన శక్తి, బలముల మూలాన్ని కనుగొనేలా మనం నడిపింప బడతాం. మనం ఏదో ప్రాముఖ్యమైనవారనే భావంతో మన సొంత మార్గాల్లోనికి వెళ్లాం,

విపత్కరమైన అనుభవం ద్వారా ఎంతటి అవసరతలోనున్న బలహీనులమో మనం నేర్చుకుంటాం. ఆలాటి అనుభవంలోనుండి జీవితానికి శ్రేష్ఠమైన అర్థంతో జీవించేలా సామర్థ్యం కలుగుతోంది. శ్రమలు, బాధలు, కష్టాలు, దుఃఖాలు లేకుండ, ధైర్యం, సహనంతో భరించడం, తన్ను తాను ఉపేక్షించుకొనడం, దయకలిగి యుండడం అనే గుణగణాలకు సవాలు చేయబడడం; ఎందుకంటే శీలము యొక్క ఈ గుణాలు శ్రమ అనే వాతావరణంలో శ్రేష్ఠంగా వృద్ధిచెందుతాయి. "ఎందువలన?" అని అడిగావనుకో, ఈ పై జవాబు చెప్పడం నావల్ల కాదు. దేవుడు లోకాన్ని ఈ విధంగా చేశాడు, మేలైనది ఏదో ఆయనకు తెలుసునని మాత్రమే నేను చెప్పగలను.

## క్రీస్తు యొక్క మాదిరి

పాపమునుండి విమోచనకు శ్రమపడడం అవసరం, ఎందుకంటె సిలువ లేకుండ క్షమాపణ లేదు. తప్పు విజయాన్ని సాధిస్తున్నట్టు కన్పించినదానిలో, నిర్మలంగాను, ధైర్యంగాను అవమానాన్ని నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి బ్రహ్మాండమైన మాదిరిని క్రీస్తు ప్రసాదించారు! "దేవుడు క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు" (2 కొరింథీ. 5:19ఎ). తన ప్రియ కుమారుని అవతరించిన కుమారుడైన దేవుని యొక్క శ్రమానుభవం లేకుండ, "నేను నిన్ను క్షమిస్తున్నాను," అని దేవుడు చెప్పలేకపోయాడు. మరణాన్ని, దుష్టునియొక్క శక్తులను జయించుట ద్వారా తన పునరుత్థానమందు ఎంత గంభీరమైన విజయాన్ని సాధించి విమోచింపబడిన వారి అంతిమ విజయానికి గ్యారంటీ యిచ్చాడో! సిలువకు మేకులతో కొట్టబడినవాడే, "నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడు" అని చెప్పినది మనం గ్రహించినట్టయితే (యోహాను 14:9), ఏ హృదయ వేదనయో లేక మానవ ఆత్మయొక్క వేదనయో ఆయన జ్ఞానానికి, గ్రహింపుకు అతీతమయ్యింది కాదని మనకు తెలుసు. క్రీస్తుయొక్క శ్రమను గూర్చి అపొస్తలుడైన పేతురు ఈ లేఖన భాగాన్ని మనకొరకు ఉంచాడు:

> తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించినయెడల మీకేమి ఘనము? మేలు చేసి బాధపడునప్పుడు మీరు సహించినయెడల అది దేవునికి హితమగును; ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తుకూడా మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను. ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను (1 పేతురు 2:20–23).

క్రీస్తు ప్రభువుయొక్క అడుగుజాడలలో నడిచే ఎవడును శ్రమను తప్పించుకొనాలని చూడదు. నన్ను పాపములనుండి విమోచించడానికి గాను దేవుడును ఆయన కుమారుడును ఎక్కువ శ్రమ తీసికొన్నారు. సిలువయొక్క అవమానాన్ని, దేవుడు మహిమగాను విజయంగాను మార్చగలిగినట్లయితే, దుఃఖ సహితమైన నా సిలువను, కష్ట కాలాన్ని మహిమ, సొగసైన కిరీటాలుగా తిప్పునట్లు నాకు సహాయము చేయగలడు.

## జవాబులో భాగంగా పరలోకం

మానవ శ్రమను గూర్చి కడసారి మాట ఒకటి చెప్పాలి: ఆ మాట "పరలోకం." "క్షణమాత్రముండు మా చులకని శ్రమ మాకొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది" (2 కొరింథీ. 4:18). మానవ శ్రమ యొక్క గాధయంతటిని భూలోకం తెలుపలేదు. ఈ జీవితం దాని కష్టాలతోను, కన్నీళ్లతోను దాటినమీదట, పవిత్రమైన ఆనందంతో కూడిన లోకముంది.

ఆ గృహాన్ని నేను పొందేలా, ప్రభువైన యేసు సిలువ భారాన్ని భరించారు. నిత్యజీవాన్ని గూర్చిన సువిశేషాన్ని మనకొరకు భద్రపరచడంలో అపొస్తలులును హత సాక్షులును బంధకాలను, హింసలను సహించారు. నేను ఇంటి ముఖంపట్టి, దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో ఆ పట్టణంమీద నా దృష్టి నిలుపగా, నా భారము తేలికైనట్టు కన్పిస్తుంది. ఈ జీవితపు పోరాటాలు, నిరాశలను దాటి నేను చూడగలను, "సర్వశ్రేష్ఠమైనది యింకా ఉంది" అని నేను ఎరుగగలను.

---

సూచనలు

[1]యు.ఎల్‌లో "మానసిక స్వస్థతలు" ఉద్యమం యొక్క భాగంగా ఉండి, మేరీ బేకర్ ఎడ్డీ (1821–1910), చిట్టచివరికి Christian Scientism అనేదాన్ని స్థాపించింది. ఆమె 1908లో *Christian Science Monitor* అనే వార్తా పత్రికను స్థాపించి, ఆత్మసంబంధమైన స్వస్థతను గూర్చి తన ఉద్దేశాలను ప్రచురించింది.